ములుగులో ప్రైవేట్ వాహనం ఎక్కుతున్న ప్రయాణికులు

బస్సుల కోసం ప్రయాణికుల పడిగాపులు

సరిపడా లేకపోవడంతో ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం

ములుగు, అక్టోబర్14(నమస్తేతెలంగాణ): సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సెలవుల అనంతరం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వారి వారి గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు సరిగా లేకపోవడంతో అవస్థలు పడ్డారు. గంటల తరబడి వేచిచూసినా బస్సులు రాకపోగా, వచ్చినవి కిక్కిరిసి ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కో బస్సులో 60 మంది ప్రయాణించాల్సి ఉండగా సుమారు 90 మంది వరకు ఎక్కడంతో బస్సులో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పయాణికుల రద్దీ క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది. ఏటూరునాగారం, మంగపేట మండలాల నుంచి వచ్చే బస్సుల్లో నిల్చునేందుకు సైతం ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. దీంతో ప్రైవేటు వాహనదారులు ములుగు నుంచి హనుమకొండ వరకు రెట్టింపు చార్జీలను వసూలు చేశారు. ఆర్టీసీ అధికారులు బస్సు ట్రిప్పులను పెంచితే ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేదని పలువురు ప్రయాణికులు మండిపడ్డారు.

ఐటీఐలో కొత్త కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు

ఏటూరునాగారం, అక్టోబర్ 14: ఐటీఐల్లో కొత్తగా ప్రవేశ పెట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో 6వ దఫా అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జగన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల చేసుకోవాలని కోరారు. ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు విద్యార్థులు వాక్ ఇన్ ఇంటర్వూ కోసం ఐటీఐలో హాజరు కావాలని కోరారు. ఆయా కోర్సుల్లో ఖాళీ ఉన్నట్లు తెలిపారు. ఆయా కోర్సులను బట్టి ఏడాది, రెండు సంవత్సరాలు కాల వ్యవధి ఉంటుందన్నారు.

రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 14: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్‌లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఒక ప్రకటన తెలిపారు. పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21న వారోత్సవాలు నిర్వహించనున్నామని, ఈ పోటీలకు విద్యార్థులతోపాటు ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ మేకర్స్ ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫొటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో, పోలీస్ పీఆర్వోకు అందజేయాలని ఆయన తెలిపారు.

పెద్దంపేటలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ రామచంద్రరావు

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

మహాదేవపూర్, అక్టోబర్ 14: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని మహదేవపూర్ సీఐ రామచంద్రరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై పవన్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. నిందితులు, అనుమానితులను గుర్తించడంలో, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

తాడిచెర్లలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

మల్హర్, అక్టోబర్ 14: మల్హర్ మండల కేంద్రంగా ఉన్న తాడిచెర్లలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేశ్ కోరారు. ఈమేరకు మండల కేంద్రంలో సోమవారం ప్రదర్శన చేపట్టారు. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న తాడిచెర్లలో రెవెన్యూ, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, జూనియర్ కళాశాల, ప్రభుత్వ దవాఖానలు ఉన్నాయన్నారు. పారిశ్రామికంగా ఉన్న తాడిచెర్లలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు విషయంలో కలెక్టర్, ఎస్పీ, కాటారం డీఎస్పీలు పరిశీలించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తాండ్ర దినేశ్, ఖమ్మంపల్లి సందీప్, ఇందారపు సమ్మయ్య, అరుణ్, ఇందారపు సిద్ధు, రఘువరణ్, మోత దీక్షిత్, కేసారపు అరుణ్, చరణ్, అభి, హేమంత్, విజయ్, ఇందారపు శివ, అనిల్ తదితరులున్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

వెంకటాపూర్, అక్టోబర్ 14: మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఇటీవల నియామకమైన 13 మంది ఉపాధ్యాయులను కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండీ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన కొండా శ్రీకాంత్, పబ్బ రమేశ్, మమత, ప్రశాంత్, అశోక్, సృజన, శృతి, రాజు, సతీశ్, రాజు, బేబీ, సమ్మయ్య, రాజస్వామిలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కొండపర్తి సదానందం, మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, కొత్తపెల్లి ఆనందం, అల్లం ఓదెలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సర్వర్ అహ్మద్

సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తిచేయాలి

- నెలాఖరులోగా 100 శాతం సాధించాలి
- ఖరీఫ్‌కు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 14: ఈ నెలాఖరులోగా సీఎంఆర్ లక్ష్యాన్ని వంద శాతం సాధించాలని కలెక్టర్ రాహుల్ శర్మ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో సీఎంఆర్, ఖరీఫ్ ధాన్యం కేటాయింపు, మిల్లుల ట్యాగింగ్, మార్కెట్ కమిటీ లైసెన్సులు, తదితర అంశాలపై పౌర సరఫరాలు, మార్కెటింగ్, సహకార శాఖ, రైస్ మిల్లర్లుతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటి వరకు సీఎంఆర్ లక్ష్యం 77.46 శాతం పూర్తి చేశామని, మిగిలిన లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఖరీఫ్‌కు సంబంధించి సీఎంఆర్ ప్రక్రియపై ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రభుత్వ ఆదేశాలు మేరకు మిల్లర్లు మార్కె ట్ కమిటీ లైసెన్స్ పొందాలని సూచించారు. సీఎంఆర్ లో పాల్గొనే ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా రెండు వేర్వే రు రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. ట్యాగ్ చేయని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం స్వీకరించొద్దని, సన్న, దొడ్డు రకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, మార్కెటింగ్ డీఎం కనకశేఖర్, సహకార అధికారి వాలియానాయక్, రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు తిరుపతి, రైస్‌మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 36 దరఖాస్తులు

ప్రజావాణికి మొత్తం 36 దరఖాస్తులు వచ్చాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవా రం ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జంగేడు గ్రామానికి చెందిన దివ్యాంగుడు పైడిపాల సుధాకర్ తనకు మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలని కోరగా వెంటనే కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ అధికారి చిన్నయ్య అందజేశారు. అక్షర ఫెసిలిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ కాంట్రాక్టర్ కలెక్టరేట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించి రూ. లక్ష తీసుకున్నారని, 5 నెలలు పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండా తనకు కాంట్రాక్టు రాలేదని వెళ్లగొట్టారని భూపాలపల్లి మండలానికి చెందిన ఎం రాజు, ఎం పూర్ణచందర్ వినతిపత్రం అందించారు. చిట్యాల మండలం శాంతినగర్ గుడిసె వాసులు తాము ఉంటున్న భూములకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో మంగీలాల్, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

సాయిబాబా మృతి సమాజానికి తీరని లోటు

కృష్ణ కాలనీ, అక్టోబర్ 14: ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మృతి సమాజానికి తీరని లోటని సీపీఐ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి భగత్ సింగ్ కాలనీలో సీపీఐ పట్టణ కమిటీ కార్యాలయంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా ఆదివాసులు, దళితులు, విద్యార్థులు, రైతులు, కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ నాయకులు పీక రవి, రామచందర్, ఇద భాస్కర్, రమేశ్‌చారి,రాజు, ఓర్సు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

నేడు కౌన్సెలింగ్

ములుగురూరల్/భూపాలపల్లి రూరల్, అక్టోబర్14: ములుగు జిల్లాలో నూతన ఉపాధ్యాయులకు నేడు పోస్టింగ్ కోసం కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఈవో పాణిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బండారుపల్లి మోడల్ పాఠశాలలో ఒరిజినల్ నియామక పత్రం, సర్టిఫికెట్లు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకొని ఉదయం 10.30కు హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా ఎస్‌జీటీలు మధ్యాహ్నం 12 గంటలకు హాజరు కావాలని, కౌన్సెలింగ్‌కు హాజరు కాని వారికి మిగిలిపోయిన ఖాళీల్లో పోస్టింగ్ ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. నియామక ఉత్తర్వులు పొందిన అన్ని క్యాడర్ల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

రాజీ లేని పోరాటం చేయాలి

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్14: ఆదివాసీ చట్టాలు, వాటి పరిరక్షణ కోసం రాజీ లేని పోరాటాలు చేయాలని తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రామచందర్ అన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షుడిగా కుడుముల నిరంజన్, ప్రధాన కార్యదర్శిగా కోరం ప్రసాద్, కార్యదర్శిగా పూనెం నాగరాజు, సహాయ కార్యదర్శిగా బుగ్గం క్రాంతికుమార్, కోశాధికారిగా పూనెం పవన్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వాసం నవీన్‌కుమార్, తెల్లం చంద్రమోహన్‌రావు ఉన్నారు.

ఎండిన వరికి ఎకరానికి రూ.50 వేలివ్వాలి

- వరి ఆయకట్టు పంట పొలాలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

గోవిందరావుపేట, అక్టోబర్14: ప్రస్తుత వాన కాలంలో వరి సాగు చేసుకున్న రైతుల చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలు ఎండిపోతున్న దృష్ట్యా ప్రభుత్వం ఎకరానికి రూ.50వేలు చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం శ్రీరామ్‌పతి కాల్వ కింద చివరి ఆయకట్టు పంట పొలాలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ్‌పతి కాల్వ కింద చివరి ఆయకట్టు వరకు నీరు అందడం లేదని, వరి పైరుకు నీరు అందే క్రమంలోనే కాల్వకు గండిపడిందని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. అంతేకా కుండా శ్రీరామ్‌పతి కాల్వ నుంచి 250 మోటర్లతో అక్రమ సాగు చేయడంతో చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక ఈ పరిస్థితి నెలకొందని తెలిపా రు. ఈ విషయంపై మంత్రి సీతక్క, సంబంధిత అధికారులు స్పందించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చిట్టిబాబు, రవి, రాజన్న, సారయ్య, బాలు, శ్రీనుతోపాటు రైతులు ఉన్నారు.



ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

బిల్ట్ కార్మికుల వేతనాలపై స్పష్టత ఇవ్వాలి

మంగపేట, అక్టోబర్14: కమలాపురం బిల్ట్ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు, గ్రాట్యుటీ విషయంలో కార్మిక జేఏసీ నాయకులు స్పష్టత ఇవ్వాలని పలువురు సీనియర్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 650 మంది కార్మికుల తరపున మిమ్మల్ని ఎన్నుకొని యాజమాన్యంతో మాట్లాడమని పంపితే ముడుపులకు ఆశపడి వారి కుటుంబాలను రోడ్డున పడేసి ఎన్సీఎల్టీ కోర్టు మోసం చేసిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ లాయర్‌కే తెలియకుండా కేసును ఉపసంహరించుకొని కార్మికులకు తీరని అన్యాయం చేశారని వాపోయారు. జేఏసీ నాయకుల్లోని కొంతమంది మాత్రమే కార్మికులను మోసం చేశారని, మిగతా వారు తమను ఎలాంటి మోసం చేయలేదని వివరించారు. ఇప్పటికైనా కార్మికులతో కలిసి వచ్చి జరిగిన అన్యాయంపై ఎన్సీఎల్టీ కోర్టును ప్రశ్నించేందుకు ముందుకు రావాలన్నారు. బిల్ట్ కర్మాగారాన్ని కొనుగోలు చేసే ప్రస్తుత యాజమాన్యం కార్మికుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతన, గ్రాట్యుటీ చెల్లింపుల్లో తమకు జరిగిన అన్యాయం విషయంపై స్థానిక మంత్రి స్పందించి ప్రభుత్వ పరంగా తగిన న్యాయం చేయాలని కోరారు. లేని పక్షాన కార్మికులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ కార్మికులు పంజాల సత్యనారాయణ, బత్తుల వెంకటనా రాయణ, గూడ యాదగిరి, గుల్లగట్టు విజయరావు తదితరులు పాల్గొన్నారు.

గ్యారీ షరీఫ్ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 14: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ హజ్రత్ సయ్యద్ మీరా హుస్సేన్ దర్గా షరీఫ్‌లో దర్గా నిర్వాహకులు పసిక రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్యారీ షరీఫ్ వేడుకలను సోమవారం రాత్రి నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ న్యాయబద్ధమైన జీవితం గడపాలని, ప్రపంచ శాంతి కొరకు పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేయగా, వారు ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

పది రూపాయల నాణేలు తీసుకోవాలి

మంగపేట అక్టోబర్14: క్రయ విక్రయాల లావాదేవీల్లో అన్ని వర్గాల వ్యాపారులు విధిగా పది రూపాయల నాణేలు తీసుకోవాలని మంగపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ శరత్ అన్నారు. రోజువారీ లావాదేవీల్లో పది రూపాయల నాణేల వాడకంపై ఎలాంటి అభ్యంతరాలు పెట్టుకోవద్దని పలువురు వ్యాపారులకు ఆయన సోమవారం సూచనలు చేశారు. ఇందుకు సంబంధించి షాపుల వద్ద కరపత్రాలను అంటించారు. బ్యాంకులో కూడా పది రూపాయల నాణేలు తీసుకుంటామన్నారు. పది రూపాయల నాణేలను తీసుకునే విషయంలో ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం వ్యాపారులెవరూ ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. మేనేజర్ వెంట క్యాషియర్ నాగుల్ మీరా షేక్ ఉన్నారు.

క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

కృష్ణ కాలనీ/భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 14: క్రీడాకారులు ఎప్పటికప్పుడు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఐడీవోసీ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో హిమాచల్ ప్రదేశ్ మనాలిలోని 14, 600 ఫీట్స్ (4250 మీటర్స్) ఎత్తు కలిగిన మౌంట్ పథల్స్ పర్వతాలను అధిరోహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన విద్యార్థులు కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రా లను అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. జిల్లాకు చెందిన విద్యార్థులు కే. విశాల్, ఎం లక్ష్మి, పి. సీతారాంచారి ఎస్ ఫర్ లైఫ్ సేనో టూ డ్రగ్స్ అనే థీమ్ తో పర్వతాన్ని అధిరోహించారని తెలిపారు. విద్యార్థులు, యువత ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమమలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి లావుడ్యా జయపాల్, ఖేలో ఇండియా సెంటర్ కోచ్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది శివసాగర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జాగరి అజయ్ యాదవ్, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణ కాలనీ, అక్టోబర్ 14: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం సాయంత్రం సీఎం కప్ క్రీడా జ్యోతి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరిన సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి లావుడ్యా జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి క్రీడాకారుల టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేశ్‌కుమార్, నోడల్ అధికారి మధు, హకీంపేట స్పోర్ట్స్ అధికారి రతన్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ స్పోర్ట్స్ పరిపాలన అధికారి ఏఎన్ గోకుల్, ఖమ్మం అట్లెటిక్ అకాడమీ కోచ్ ఎండీ గౌస్, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జాగరి అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం: కలెక్టర్ దివాకర

ములుగురూరల్: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. సీఎం కప్ క్రీడా జ్యోతి ములుగు జిల్లాకు చేరిన సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో కలిసి కలెక్టర్ క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, తహసీల్దార్ విజయ్ భాస్కర్, యువజన క్రీడల అధికారి తుల రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మంత్రి సీతక్క తనయుడు సూర్య, కాంగ్రెస్ నాయకులు చింతనిప్పుల భిక్షపతి, బానోత్ రవిచందర్, ఓరుగంటి అనిల్, డీపీఆర్వో రఫీక్ పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ

సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దివాకర

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, అక్టోబర్14: ప్రజావాణి అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించా రు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డితో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 11 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు 3, పెన్షన్‌ల కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల కోసం 2, ఇతర శాఖలకు 2 వచ్చినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ పెండింగ్‌లో ఉన్న అర్జీల పరిష్కారానికి మండలాల వారీగా సమీక్షించారు. కార్యక్రమం లో డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, డీసీవో సర్దార్‌సింగ్, డీఈవో పాణిని, డీపీవో దేవ్‌రాజ్, డీడబ్ల్యూవో శిరీష, డీసీఎస్‌వో షాపైజుల్ హుస్సేనీ, డీఎం డీసీఎస్‌వో రాంపతి, డీఏవో సురేశ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాదివస్‌లో ఫిర్యాదుదారుడితో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

పోలీసు సేవల్ని వినియోగించుకోవాలి: ఎస్పీ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 14: ప్రజలు నిర్భయంగా, స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 12 మంది ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబధిత ఎస్సైలు, సీఐలకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో వర్షం

ఏటూరునాగారం, అక్టోబర్ 14: మండలంలో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడింది. ఒక్క సారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని మేఘాచ్ఛాదమైంది. సుమారు గంట పాటు వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

గణపురం, అక్టోబర్14: అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని సునీత ఫిల్లింగ్ స్టేషన్‌లో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు అందుబాటులో ఉంచిన కార్బన్ డై ఆక్సైడ్ సిలిండర్, ఇసుకతో కూడిన బకెట్‌లను ఉపయోగించే విధానాన్ని ప్రత్యక్షంగా వివరించారు. లీడింగ్ ఫైర్ మ్యాన్ సత్తయ్య, ఫైర్ సిబ్బంది దుగ్యాల లక్ష్మణ్ రావు,కళ్యాణ్ శ్రావణ్ కుమార్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

'మేడిగడ్డ'కు 82,330 క్యూసెక్కుల వరద

మహాదేవపూర్,అక్టోబర్ 14: మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్‌కు వరద కొనసాగుతున్నది. సోమవారం 82,330 క్యూసెక్కుల ప్రవాహం రాగా, మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 89.90 మీటర్ల ఎత్తులో ఉంది.

టీయూఎఫ్ జిల్లా అధికార ప్రతినిధిగా రాజయ్య

రాజయ్యయాదవ్

కృష్ణ కాలనీ, అక్టోబర్ 14: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా మల్హర్ మండలానికి చెందిన బోయిని రాజయ్యయాదవ్‌ను నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీ